తెలుగు దినపత్రిక https://aksharagalam.com

# అక్షరగళం

ప్రతి అక్షరం ప్రజల కోసం






## ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్



**వెల్దండ జూన్ 15(అక్షర గళం )**

వన మహోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్ అన్నారు. సోమవారం వెల్దండ మండల కేంద్రంలోని బుధార్ పేట ఆంజనేయస్వామి దేవాలయము వద్ద వన మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలను నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఈ సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. నాటిన మొక్కలను కాపాడుకోవడం మన బాధ్యత అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి గిరి వార్డు నెంబర్ సభ్యులు వాణి పురుషోత్తం చారి ముదిగొండ కవిత రమేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతి రెడ్డి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణానికి ఉప్పల ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందజేత

**వెల్దండ జూన్ 15 మన (అక్షర గళం )**



వెల్దండ మండల పరిధిలోని అజిలాపూర్ గ్రామంలో అసంపూర్తిగా ఉన్న ఇంటి నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సహకారంతోఅవసరమైన స్టీల్, సిమెంట్‌ను అందజేశారు.రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో సర్పంచ్ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో సల్వాది రాణిమ్మ ఇంటి నిర్మాణానికి సరిపడా స్టీల్ మరియు సిమెంట్ ఆర్థిక సహాయం సర్పంచ్ రమేష్ గౌడ్ అందజేశారు కార్యక్రమంలో ఉప సర్పంచ్ గణేష్ గౌడ్ .బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికులకు అన్నప్రసాదం వితరణ..




**కల్వకుర్తి, జూన్ 15(అక్షరగళం):**

కల్వకుర్తి ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో సోమవారం అమావాస్య దినాన్ని పురస్కరించుకొని ఆర్యవైశ్య మహాసభ సంఘం ఆధ్వర్యంలో ప్రయాణికులకు అన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 650 మందికి అన్నదానాన్ని చేసినట్లు అన్న ప్రసాదన పంపిణీ కమిటీ ఇంచార్జ్ గార్లపాటి శ్రీనివాసులు శంభు ముత్యాలు మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ సంఘం పట్టణ అధ్యక్షులు వాస శేఖర్ ముఖ్యఅతిథిగా చేయూత ఫౌండేషన్ అధ్యక్షుడు కల్వ రమేష్ ఆర్యవైశ్య మహాసభ సంఘం సభ్యులు రైస్ మిల్లర్స్ రికార్డింగ్ గ్రేటర్ కిరాణం అసోసియేషన్ సభ్యులు ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు..



**కల్వకుర్తి,జూన్ 15(అక్షరగళం):**

తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆర్థిక విద్యాశాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు సోమవారం కల్వకుర్తి మున్సిపాలిటీలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల చాంబర్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కేక్ కట్ చేశారు. ప్రజా ప్రతినిధులకు కౌన్సిలర్లకు కేక్ పంచి పెట్టి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్ ఎమ్మెల్యేకు కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలును తెలుపుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడుతూ ప్రజాసేవ సామాజిక నిబద్ధతతో రాష్ట్ర అభివృద్ధి కోసం విశిష్ట సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమం కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**కల్వకుర్తి, జూన్ 15(అక్షరగళం):**



కల్వకుర్తి పట్టణంలోని ఇందిరా నగర్ కాలనీకి చెందిన చిత్తారి రామేశ్వరమ్మ నిరుపేద ఒంటరి మహిళ నివాసం ఇటీవల అగ్ని ప్రమాదం సంభవించి పూర్తిగా కాలిపోవడంతో ఆమె నిరాశ్రయురాలయ్యింది సోమవారం మిత్ర ఫౌండేషన్ సభ్యులు కుటుంబాన్ని పరామర్శించి 5000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## బొల్లంపల్లిలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం


**వెల్దండ జూన్ 15 (అక్షర గళం)**



వెల్దండ మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామంలో గ్రామీణ ప్రాంతాల పేదల ఆరోగ్యం కోసమే బొల్లంపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఎల్బీనగర్ కామినేని హాస్పిటల్ వారి సహకారంతో బొల్లంపల్లి గ్రామ సర్పంచ్ సత్తూరి ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించిన గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన ఈ శిబిరాన్ని సర్పంచ్ సత్తూరి ప్రసాద్ గౌడ్ ప్రారంభించారు వైద్యురాలు డాక్టర్ సాత్విక ఆధ్వర్యంలో 150 మందికి సాధారణ పరీక్షలు, 120 మందికి మధుమేహ, బీపి వంటి వ్యాధి పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఉచిత వైద్య శిబిరాలు గ్రామీణ పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహించి, మందులు అందజేసిన కామినేని ఆసుపత్రి వైద్యులకు సర్పంచ్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కామినేని ఆస్పత్రి సీనియర్ ఎగ్జిక్యూటివ్ కే. దేవేందర్ రావు, పంచాయతీ కార్యదర్శి అన్నపూర్ణ, నాయకులు కొమ్ము రవి, విజేందర్ రెడ్డి, వార్డు సభ్యులు ధన్సింగ్ నాయక్, ఆశా కార్యకర్తలు జయమ్మ, దేవకమ్మ, స్టాఫ్ నర్స్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుంగ్‌ఫూ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్





**వెల్దండ జూన్ 15 (అక్షర గళం)**

వెల్దండ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో సోమవారం చైనీస్ లీ షావోలిన్ కుంగ్‌ఫూ మరియు లియోపార్డ్ షావోలిన్ కుంగ్‌ఫూ అకాడమీ ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ (పరీక్షలు) ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెల్దండ గ్రామ సర్పంచ్ యాదమ్మ వెంకటయ్య గౌడ్ గారు, లియోపార్డ్ షావోలిన్ కుంగ్‌ఫూ అధ్యక్షులు ఎన్నం శ్రీనివాస్ గ్రాండ్ మాస్టర్ తాడేం రవి కుమార్ తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీధర్ గారు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత మరియు విద్యార్థులు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల శారీరక దృఢత్వం, మానసిక ఏకాగ్రత, ఆత్మరక్షణ నైపుణ్యాలు పెంపొందుతాయని తెలిపారు. ముఖ్యంగా బాలబాలికలకు మార్షల్ ఆర్ట్స్ శిక్షణ ఎంతో ఉపయోగకరమని, ప్రతి విద్యార్థి ఈ కళలను అభ్యసించాలని సూచించారు ఈ కార్యక్రమంలో వెల్దండ మార్షల్ ఆర్ట్స్ కోచ్ బిట్టి చంద్రశేఖర్ ప్రవీణ్, సుధాకర్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు. బెల్ట్ గ్రేడింగ్ పరీక్షల్లో పాల్గొన్న విద్యార్థులకు అతిథులు శుభాకాంక్షలు తెలియజేసి, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి సర్పంచ్ సత్తూరి ప్రసాద్ గౌడ్

**వెల్దండ జూన్ 15 (అక్షర గళం )**

నవ మహోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని బొల్లంపల్లి గ్రామ సర్పంచ్ సత్తూరి ప్రసాద్ గౌడ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వన మహోత్సవంలో భాగంగా సోమవారం వెల్దండ మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామపంచాయతీలోని ఎర్రవాడిక సమీపంలోని రోడ్డు కిరువైపులా ఉపాధి హామీ సిబ్బంది మరియు కూలీలతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాతావరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి, వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి అన్నపూర్ణ, నాయకులు కొమ్ము రవి, పకాడి అంజయ్య, పోలే శివ కుమార్, రంగయ్య, పకాడి జంగయ్య , వెంకటయ్య, పోలె జంగయ్య మరియు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.



## పారిశుధ్య కార్మికులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూస్తా : ఎస్ ఎస్ పోతారెడ్డి

**అక్షర గళం, కుత్బుల్లాపూర్ :**

సుభాష్ నగర్ డివిజన్ అపురూప కాలనీ లో ఎస్ఎఫ్ఐ మొగలయ్య నిర్లక్ష్యంతో సోమవారం జిహెచ్ఎంసి ఉన్నత సిబ్బంది రంగంలోకి దిగారు. ఆదివారం ఎస్ఆర్ నాయక్ నగర్, అపురూప కాలనీ, రామ్ రెడ్డి నగర్ లో సూపర్వైజర్ నిర్లక్ష్యం వల్ల పారిశుధ్య కార్మికులు ఐదు నిమిషాలు లేటు వచ్చారని అటెండెన్స్ వేయకుండా ఆయా కాలనీలో పారిశుధ్య నిర్వహణ లేకుండా వారిని ఇంటికి పంపిన ఘటన మనకు తెలిసిన విషయమే. సూపర్ వైజర్ పై వచ్చిన ఆరోపణలు తో వివిధ దినపత్రికలో వచ్చిన వార్తల ఆధారంగా జిహెచ్ఎంసి అధికారులు రంగంలోకి దిగారు. ఇటువంటి ఘటన మరొకసారి జరగకుండా చూస్తానని ఎస్ఎస్ పోతా రెడ్డి



అపురూప కాలనీకి విచ్చేసి హామీ ఇచ్చారు. సూపర్వైజర్ మొగలయ్య పై చర్యలు తీసుకుంటామని పారిశుధ్య కార్మికులకు ఎటువంటి ఇబ్బంది రాకుండా గ్యాప్ లేకుండా చూస్తామని పోతా రెడ్డి , సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీ నారాయణ కి , ఎస్సార్ నాయక్ నగర్ మాజీ ప్రెసిడెంట్ ఆలూరి వెంకట శేషాచారి కి హామీ ఇచ్చారు. అనంతరం గుబ్బల లక్ష్మీనారాయణ, ఆలూరు వెంకట శేష చారి మాట్లాడుతూ గతంలో కూడా ఇటువంటి పరిణామాలు చాలా జరిగాయని ఇకపై జరగకుండా సూపర్వైజర్ ను తక్షణమే రిమూవ్ చేయాలని డివిజన్ లో కాలనీలన్నీ కూడా పరిశుభ్రంగా ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని పోతా రెడ్డి ని కోరారు.

